హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

# యెహోవా/యేసుక్రీస్తు క్షమించిన వారు

## యెహెూవా క్షమించిన వారు:

**కయీను : నిరపరాధిని చంపిన మొదటి అపరాధి**

**1. కయీను:- ఆది 4:5** కయీనును అతని యర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు. కాబట్టి కయీనుకు మిక్కిలి కోపము వచ్చి అతడు తన ముఖము చిన్నబుచ్చుకొనగా

కయీను దేవునికి ఇష్టమైన బలి అర్పించకపోయిన కయీనును దేవుడు ఏమి అనలేదు. కయీను హేబేలును చంపిన తరువాత కయీను నీ తమ్ముడు ఎక్కడ అని యెహెూవా దేవుడు అడిగితే నేను ఏమైన కావలి వాడనా? అని ఎదురు యెహెూవా దేవున్ని ప్రశ్నించాడు. ఆది 4:9 తమ్ముని చంపిన కయీను చంప బడాలి కాని దేవుడు కయీను చంపలేదు. పైగా కయీనును ఎవరు చంపకుండా యెహెూవా దేవుడు ఒక గురుతు వేశాడు.

**1యోహా 3:12** మనము కయీను వంటివారమై యుండరాదు.వాడు దుష్టుని సంబంధియై తన సహెూదరుని చంపెను: వాడతనిని ఎందుకు చంపెను? తన క్రియలు చెడ్డవియు తన సహెూదరుని క్రియలు నీతిగలవియునై యుండెను గనుకనే గదా?

**యూదా 11** అయ్యో వారికి శ్రమ. వారు కయీనునడిచినమార్గమున నడిచిరి, బహుమానము పొందవలెనని బిలామునడిచినతప్పుత్రోవలో ఆతురముగా పరుగెత్తిరి; కోరహుచేసినట్టుతిరస్కారము చేసి నశించిరి.

**2. నోవహు కాలంలో:- ఆది 9:20-24**

నోవహు వ్యవసాయము చేయనారంభించి, ద్రాక్ష తోట వేసెను.పిమ్మట ద్రాక్షరసము త్రాగి మత్తుడై తన గుడారములో వస్త్రహీనుడుగా నుండెను. అప్పుడు కానానుకు తండ్రియైన హాముతనతండ్రివస్త్రహీనుడై యుండుటచూచి బయటనున్న తన యిద్దరు సహెూదరులకు ఆ సంగతి తెలిపెను. అప్పుడు షేమును, యాపెతును వస్త్రమొకటి తీసికొని తమ యిద్దరి భుజములమీద వేసుకొని వెనుకకు నడిచి వెళ్లి తమ తండ్రి దిసమొలను కప్పిరి; వారి ముఖములు వెనుకతట్టు ఉండుటవలన తమ తండ్రి దిసమొలను చూడలేదు. అప్పుడు నోవహు మత్తునుండి మేలుకొని తన చిన్నకుమారుడు చేసినదానిని తెలిసికొని

**3. సొదొమా గొమొఱ్ఱా:- ఆది 18:32**

**అతడు- ప్రభువు కోపపడనియెడల నేనింకొకమారే మాటలాడెదను; ఒక వేళ అక్కడ పదిమంది కనబడుదురేమో అనినప్పుడు ఆయన- ఆ పదిమందినిబట్టి నాశనముచేయక యుందుననెను.**

సొదొమా గొమొఱ్ఱా ప్రజలను క్షమించడానికి దేవుడు అబ్రాహాము చేసిన విజ్ఞాపనలన్నీ అంగీకరించాడు. 50 మంది నీతిమంతులుంటే ఆ ఉపద్రవాన్ని ఆపాలని అబ్రాహాము మొదలుపెట్టి 40, 30, 20, 10 వరకు బేర సారలాడాడు. చివరికి 10 మంది లేనందున ఆ ప్రాంతాలను నశింపజేస్తూ లోతు కుటుంబములోని నలుగురిని కాపాడారు.

**4. రాహాబును:-** **యెహో 2:1**

నూను కుమారుడైన యెహోషువ వేగులవారైన యిద్దరు మనుష్యులను పిలిపించి- మీరు పోయి ఆ దేశమును ముఖ్యముగా యెరికోను చూడుడని వారితోచెప్పి, షిత్తీమునొద్దనుండి వారిని రహస్యముగా పంపెను. వారు వెళ్లి రాహాబను నొక వేశ్యయింట చేరి అక్కడ దిగగా.

**హెబ్రీ 11:31** విశ్వాసమునుబట్టి రాహాబను వేశ్య వేగులవారిని సమాధానముగా చేర్చుకొనినందున అవిధేయులతో పాటు నశింపకపోయెను.

రాహాబు వేశ్య పైగా అన్యదేశములో ఉంది. దేవుని సేవకులను దాచిన కారణంగా, వారిని కాపాడేందుకు తన ప్రాణాన్ని పణంగా పెట్టింది. అవపరమైతే అబద్ధమాడింది. అందుకే ఆమె నీతిమంతురాలిగా తీర్పు తీర్చబడింది. ఆ కుటుంబానికి రక్షణనిచ్చారు.

దేవుడు శల్మాను నిచ్చి వివాహం చేసి ఆ వంశంలో నుండి క్రీస్తు వచ్చిన సందర్భము మనం జ్ఞాపకము చేసుకోవాలి.

**5. ఇశ్రాయేలు ప్రజలను:- యిర్మీ 31:31,34**

**ఇదిగో నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి; ఇదేయెహోవా వాక్కు.**

**నేను వారికి దేవుడనై యుందును వారు నాకు జనులగుదురు; వారు మరి ఎన్నడును- యెహోవాను గూర్చి బోధనొందుదము అని తమ పొరుగువారికిగాని తమ సహోదరులకుగాని ఉపదేశము చేయరు; నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను గనుక అల్పులేమి ఘనులేమి అందరును నన్నెరుగుదురు; ఇదే యెహోవా వాక్కు.**

ఇశ్రాయేలు ప్రజలు తాగి తందనాలాడి, దూడ బోమ్మ ఎదుట సాగిలపడి మ్రొక్కిన అనేక మారులు తిరుగుబాటు చేసిన దేవునికి ఆయాసం కలిగించిన వారు పశ్చత్తాపపడ్డ ప్రతిసారి వారిని క్షమించారు.

అన్యులు దేవున్ని, దేవుని బిడ్డలను దూషించినా, ద్వేషించిన వారిని మన్నించి అన్యజనాంగములో నుండి రూతును విశ్వాసిగా మార్చి ఆ వంశంలో క్రీస్తు జన్మించారు.

రూతుకు ఒక ప్రత్యేక స్థానం దయ చేశాడు.

**6. అన్యులును:-**

అన్యులను వెలివేయక వారికి పరిశుద్ధాత్మను దయచేసి కుమారులు, కుమార్తెల కంటే శ్రేష్ఠమైన నామమును దయ చేశారు.

ఇంత చేసిన దేవుడు ఒక విషయం మాత్రం ఓర్చుకోరు, క్షమించరు. అది నిరపరాధి రక్తమును చిందించుట

**యేసు క్రీస్తు క్షమించే దేవుడు:-**

**మత్తయి 9:6** అయినను **పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి అధికారము కలదని** మీరు తెలిసికొనవలెను అని చెప్పి, ఆయన పక్షవాయువు గల వాని చూచి

**మార్కు 2:7** వారు- ఇతడు ఇట్లెందుకు చెప్పుచున్నాడు? దేవదూషణ చేయుచున్నాడు గదా; **దేవుడొక్కడే** తప్ప పాపమును క్షమింపగలవాడెవడని తమ హృదయములలో ఆలోచించుకొనిరి.

**లూకా 24:47** యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో **ఆయనపేరట** మారు మనస్సును పాప

**క్షమాపణయు ప్రకటింపబడుననియు** వ్రాయబడియున్నది.

**అపో.కా 10:43** ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు **ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందునని** ప్రవక్తలందరు ఆయననుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నారనెను.

**కొల 1:14 ఆ కుమారునియందు** మనకు విమోచనము, అనగా **పాప క్షమాపణ కలుగుచున్నది.**

**1యోహా 1:9** మన పాపములను **మనము ఒప్పుకొనిన యెడల**, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడు ను గనుక ఆయన **మన పాపములను క్షమించి** సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.

**యేసు క్రీస్తు క్షమించిన కొంత మంది**

**1. పక్షవాయువు గలవాడు:– మార్కు 2:10** అయితే పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్య కుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొనవలెనని వారితో చెప్పి

**2. పాపాత్మురాలైన స్త్రీ:– లూకా 7:4, 48** ఆమె విస్తారముగా ప్రేమించెను గనుక ఆమెయొక్క విస్తార పాప ములు క్షమించబడెనని నీతో చెప్పుచున్నాను. ఎవనికి కొంచెముగా క్షమింపబడునో, వాడు కొంచెముగా ప్రేమించునని చెప్పి। – నీ పాపములు క్షమింపబడియున్నవి అని ఆమెతో అనెను.

**3. బేతెస్థ కోనేరు:– యోహా 5:14** అటుతరువాత యేసు దేవాలయములో వానిని చూచి ఇదిగో స్వస్థత నొందితివి; మరి యెక్కువ కీడు నీకు కలుగకుండునట్లు ఇకను పాపము చేయకుమని చెప్పగా

**4. పేతురు:– లూకా 22:32** నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీకొరకు వేడుకొంటిని; నీ మనసు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుమని చెప్పెను.

**యోహా 21:15** వారు భోజనముచేసిన తరువాత యేసు సీమోను పేతురును చూచి– యోహాను కుమారుడ వైన సీమోనూ, వీరికంటె నీవునన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా? అనిఅడుగగా అతడు– అవును ప్రభువా నేను నిన్ను ప్రేమించుచున్నానని నీవే యెరుగుదువని ఆయనతో చెప్పెను. యేసు– నా గొఱ్ఱె పిల్లలను మేపుమని అతనితో చెప్పెను.

**5. తోమా:– యోహా 20:23,28** మీరు ఎవరి పాపములు క్షమింతురో అవి వారికి క్షమింపబడును; ఎవరి పాపములు మీరు నిలిచియుండనిత్తురో అవి నిలిచియుండునని వారితో చెప్పెను.

అందుకు తోమా ఆయనతో– నా ప్రభువా, నా దేవా అనెను.

**6. బరబ్బ:– మార్కు 15:7** అధికారుల నెదిరించి, కలహములో నరహత్య చేసినవారితో కూడ బంధించబడి యుండిన బరబ్బ అను ఒకడుండెను.

**మత్త 27:16** ఆ కాలమందు బరబ్బ అను ప్రసిద్ధుడైన యొక ఖయిదీ చెరసాలలో ఉండెను.

**7. వ్యభిచారంలో పట్టబడిన స్త్రీ:– యోహా 8:11** ఆమె– లేదు ప్రభువా అనెను. అందుకు యేసు– నేనును నీకుశిక్ష విధింపను; నీవు వెళ్లి ఇక పాపము చేయకుమని ఆమెతో చెప్పెను.

**8. సిలువలో :– లూకా 23:34** యేసు– తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించు మని చెప్పెను. వారు ఆయన వస్త్రములు పంచుకొనుటకై చీట్లువేసిరి.

**9.ఎన్ని సార్లు క్షమించాలి:– మత్త 18:21** ఆ సమయమున పేతురు ఆయనయొద్దకు వచ్చి– ప్రభువా, నా సహోదరుడు నాయెడల తప్పిదము చేసిన యెడల నేనెన్నిమారులు అతని క్షమింపవలెను? ఏడు మారుల మట్టుకా? అని అడిగెను.

➢ **క్షమించే దేవుడు మనకిచ్చిన ఆజ్ఞ ఏమిటి:–**

**యోహాను 20:23** మీరు ఎవరి పాపములు క్షమింతురో అవి వారికి క్షమింపబడును; ఎవరి పాపములు మీరు నిలిచియుండనిత్తురో అవి నిలిచియుండునని వారితో చెప్పెను.

**ఎఫె 4:32** ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.

**మత్త 6:12** మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము.

**లూకా 6:38** క్షమించుడి, అప్పుడు మీరు క్షమింపబడుదురు; ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలవబడునని చెప్పెను.

**లూకా 17:3** మీ విషయమై మీరే జాగ్రత్తగా ఉండుడి. నీ సహోదరుడు తప్పిదము చేసినయెడల అతని గద్దించుము; అతడు మారుమనస్సు పొందిన యెడల అతని క్షమించుము.

**1. సహోదరుని ప్రేమించాలి:–**

**1యోహా 4:15** యేసు దేవుని కుమారుడని యెవడు ఒప్పుకొనునో, వానిలో దేవుడు నిలిచియున్నాడు, వాడు దేవునియందున్నాడు.

**2. పొరుగు వానిని ప్రేమించాలి:–**

**మత్త 22:39** నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దానివంటిదే.

**3. శత్రువును ప్రేమించాలి:–**

**మత్త 5:44** నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీశత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి.

**4. శత్రువుల కోసం ప్రార్థించాలి:–**

**మత్త 5:44** మిమ్మును హింసించు వారి కొరకు ప్రార్థన చేయుడి.

**5. ఒకరినొకరు ప్రేమించాలి:–**

**యోహా 13:34** మీరు ఒకరి నొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను.

**6. భార్యను ప్రేమించాలి:–**

**ఎఫె 5:25** పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించును.